ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 12.03.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రపంచ మహిళా రైతు సదస్సును ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు.

2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న కేరళం, తమిళనాడు రాష్ట్రాల్లో పర్యటించి 16 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు.

3. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది.

4. ఎల్‌పీజీ దిగుమతులు సాఫీగా జరిగేలా ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ తెలిపింది.

5. ఐపీఎల్ 2026 మొదటి దశ షెడ్యూల్‌ను బీసీసీఐ ప్రకటించింది. ఈ టోర్నీ ఈనెల 28న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ప్రారంభం కానుంది.

**PREZ- GCWAS 2026**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రపంచ మహిళా రైతు సదస్సు 2026 ను ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు రోజుల పాటు ఈ సదస్సు జరుగుతుంది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ICAR డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం.ఎల్. జాట్ విలేకరులతో మాట్లాడుతూ... 2026 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా రైతుల సంవత్సరంగా ప్రకటించిందని, దానికి అనుగుణంగానే ఈ ప్రపంచ స్థాయి సదస్సును

నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులో మహిళా రైతుల కోసం, అత్యాధునిక సాంకేతిక ఆవిష్కరణలపై చర్చలు జరుగుతాయని, మన దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సుమారు 700 మంది శాస్త్రవేత్తలు, పరిశ్రమల అధిపతులు, మహిళా స్టార్టప్ వ్యవస్థాపకులు ఈ సదస్సులో పాల్గొంటారని తెలిపారు.

NSD

**MORN. PM-THIRUCHIRAPALLI VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న కేరళం, తమిళనాడు రాష్ట్రాల్లో పర్యటించి 16 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. తమిళనాడులోని పంజపూర్‌లో 5 వేల 650 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు కనెక్టివిటీని మెరుగుపరుస్తాయని, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలను పెంచుతాయని తద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని తెలిపారు.

**S/B - PM**

ప్రధానమంత్రి ఐదు కొత్త రైలు సర్వీసులను జెండా ఊపి ప్రారంభించారు. వీటిలో రెండు అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లు, రెండు సాధారణ ఎక్స్ ప్రెస్ రైళ్లు, ఒక ప్యాసింజర్ రైలు ఉన్నాయి. నీలగిరి, ఈరోడ్ జిల్లాల్లో సుమారు 3,680 కోట్ల రూపాయల వ్యయంతో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ చేపట్టనున్న సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ కు మోదీ శంకుస్థాపన చేశారు. అలాగే, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లూబ్ బ్లెండింగ్ ప్లాంట్‌ను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ...

**S/B - PM**

అనంతరం నరేంద్రమోదీ ప్రసంగిస్తూ... పశ్చిమ ఆసియాలో జరుగుతున్న ఘర్షణలు ప్రపంచ ఇంధన సరఫరాపై ప్రభావం చూపుతున్నాయని ప్రధానమంత్రి ప్రస్తావించారు.

**S/B - PM**

అంతకుముందు, మోదీ కేరళం లోని ఎర్నాకులంలో సుమారు 11 వేల కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. కొచ్చిలో జరిగిన అఖిల కేరళ ధీవర సభ స్వర్ణోత్సవ వేడుకల్లో కూడా పాల్గొన్నారు. దేశంలోని మత్స్యకార సమాజ సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

NSD

**PM- KISAN**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు అస్సాంలోని గౌహతిలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 22వ విడత నిధులను విడుదల చేస్తారు. 9 కోట్ల 32 లక్షలకు పైగా రైతుల ఖాతాల్లో 18 వేల 640 కోట్ల రూపాయలు నేరుగా జమ చేయనున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ పథకం కింద ఇప్పటి వరకు 4 లక్షల 27 వేల కోట్ల రూపాయల నిధులను బదిలీ చేసినట్లు సామాజిక మాధ్యమ వేదికగా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో రైతు సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు. ఈ పథకం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందని, రైతులు అప్పులపై ఆధారపడటం తగ్గిందని మంత్రి అన్నారు.

NSD

**EVE LS - RESOLUTION - OM BIRLA**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ... ప్రతిపక్షాలు స్పీకర్ సమగ్రతను ప్రశ్నించడం దురదృష్టకరం అన్నారు. దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత, లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీసుకురావడం పార్లమెంటరీ రాజకీయాలకు, సభకు విచారకర సంఘటన అన్నారు. స్పీకర్ ఏ రాజకీయ పార్టీకి కాదు, సభకు చెందినవారని అన్నారు.

**Byte - అమిత్ షా**

బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ... కేవలం కొందరు ప్రతిపక్ష నాయకులను సంతృప్తి పరచడానికే ఈ తీర్మానాన్ని తీసుకొచ్చారని, విదేశీ పర్యటనల్లో రాహుల్ గాంధీ భారత రాజ్యాంగం, పార్లమెంట్, ఎన్నికల సంఘంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

**బైట్ - రవిశంకర్ ప్రసాద్**

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. సభలో తనను మాట్లాడకుండా పలు సందర్భాల్లో అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఏ ఒక్క పార్టీకో కాదని, అది దేశం మొత్తానికి చెందిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య సూత్రాలను కాపాడటానికే ఈ తీర్మానం తెచ్చామన్నారు. ప్రతిపక్ష సభ్యులు మాట్లాడేటప్పుడు మైకులు కట్ చేస్తున్నారని, దేశానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలను ప్రస్తావించే అవకాశం స్పీకర్ ఇవ్వడం లేదని ఆరోపించారు.

NSD

**VAISHNAW - PM TRAINS TN**

తమిళనాడుకు ఐదు కొత్త రైలు సర్వీసులను ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించారు. వాటిలో రెండు అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్‌లు, రెండు ఎక్స్ ప్రెస్ రైళ్లు, ఒక ప్యాసింజర్ రైలు సర్వీసు ఉన్నాయి. ఈ రైళ్లు యువతకు కొత్త అవకాశాలు కల్పిస్తాయని, రాష్ట్రంలో కనెక్టివిటీని పెంచడంతో పాటు పర్యాటకం, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

NSD

**WOMEN- PANCHAYATI RAJ**

ప్రజాస్వామ్యంలో మహిళలే కీలకమని కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అన్నారు. ఢిల్లీలో జరిగిన మహిళా పంచాయతీ ప్రతినిధుల జాతీయ సదస్సులో మాట్లాడుతూ... దేశంలోని 14 లక్షల మంది మహిళా ప్రతినిధులు సుపరిపాలన అందిస్తున్నారని, ప్రస్తుతం పంచాయతీల్లో 46 శాతం మంది మహిళలే ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా మహిళల భద్రత కోసం నిర్భయ్ రహో నూతన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే, గ్రామీణ పాలనలో విశేష ప్రతిభ కనబరిచిన 24 రాష్ట్రాల మహిళా ప్రతినిధులను సన్మానించారు.

NSD

ఇంటర్

తెలంగాణాలో ఈరోజు జరిగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం Chemistry Paper I, Commerce Paper I కి Set :-B ప్రశ్నాపత్రం ఎంపిక చేశారు. విద్యార్థులు గమనించగలరు.

DESK

**BPCL- LPG SUPPLY**

ఎల్‌పీజీ దిగుమతులు సాఫీగా జరిగేలా ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ తెలిపింది. ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ఎల్‌పీజీ దిగుమతులపై ఉన్న ఆంక్షల కారణంగా, అందుబాటులో ఉన్న నిల్వలను అందరికీ సమానంగా పంపిణీ చేసేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు BPCL సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొంది. ఎల్‌పీజీ సిలిండర్ల కేటాయింపులో గృహ వినియోగదారులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు, ఇతర రంగాల నుండి వచ్చే ఎల్‌పీజీ సరఫరా అభ్యర్థనలను ప్రస్తుతం ఒక ఉమ్మడి కమిటీ సమీక్షిస్తోందని తెలిపింది.

NSD

**EVE IMD- WEATHER**

గుజరాత్‌లో ఈరోజు వేడిగాలులు వీచే అవకాశం ఉందని, దీంతో భారత వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. రాగల రెండు రోజులు కర్ణాటక, కేరళం, మాహేలో ఇలాంటి పరిస్థితులే ఉంటాయని తెలిపింది. జమ్మూ కాశ్మీర్, లడఖ్, జార్ఖండ్, ఒడిశా, ఉత్తరాఖండ్, ఈశాన్య ప్రాంతంలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, ఈదురుగాలులు వీస్తాయని IMD అంచనా వేసింది.

NSD

**FIH HOCKEY**

హైదరాబాద్‌లో నిన్న సాయంత్రం జరిగిన FIH మహిళల హాకీ ప్రపంచ కప్ క్వాలిఫైయర్స్ 2026 పూల్-బి మ్యాచ్‌లో భారత జట్టు వేల్స్ పై 4-1 తేడాతో ఘన విజయం సాధించింది. రేపు జరిగే సెమీ-ఫైనల్‌లో భారత్, ఇటలీతో తలపడనుంది.

NSD

**IPL:**

ఐపీఎల్ 2026 మొదటి దశ షెడ్యూల్‌ను బీసీసీఐ ప్రకటించింది. ఈ టోర్నీ ఈనెల 28న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ప్రారంభం కానుంది. తొలి పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ తో తలపడనుంది. తొలి దశలో మార్చి 28 నుండి ఏప్రిల్ 12 వరకు మొత్తం 20 మ్యాచ్‌లు జరగుతాయి. మూడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, ఎన్నికల తేదీలు ఖరారైన తర్వాతే పూర్తి స్థాయి షెడ్యూల్‌ను విడుదల చేస్తామని బోర్డు తెలిపింది.

NSD

**SUDHIR** **MP-I** **12.03.2026**

**PREZ- GCWAS 2026**

President Droupadi Murmu will inaugurate the Global Conference on Women in Agri-Food Systems 2026 In New Delhi today. The three-day conference with the theme Driving Progress, Attaining New Heights will be held at the Indian Council

of Agricultural Research (ICAR) Convention Centre in the national capital. Union Agriculture and Farmers' Welfare Minister Shivraj Singh Chouhan will also be present on the occasion.

Addressing a press conference yesterday, Director General of ICAR, Dr M. L. Jat, said that the programme is taking place during the UN-declared International Year for Women Farmers in 2026. Referring to the theme of the event, he said Driving Progress, Attaining New Heights is perfectly aligned with the global focus on women farmers. Dr Jat said that this conference will help to promote gender-responsive policymaking, technological innovation, and inclusive agricultural development.

The Ministry informed that the conference is expected to witness participation of over 700 delegates, including scientists, policymakers, industry leaders, entrepreneurs, development professionals, women farmers, start-ups, and students from India and across the world.

**<><>CB/SAKLEN/ROHAN/ISHANI/0518 HRS**

**SUDHIR MP-I 12.03.2026**

**MORN. PM-THIRUCHIRAPALLI VISIT**

Prime Minister Narendra Modi launched various development projects worth over 16 thousand crore rupees in Keralam and Tamil Nadu, yesterday. The Prime Minister laid the foundation stone for various projects and dedication of completed projects in Tamil Nadu to the tune of 5,650 crore rupees at Panjappur in Tamil Nadu's Tiruchirapalli. Speaking on the occasion, Mr Modi said, infrastructure development programmes initiated by the central government will improve connectivity and increase job opportunities for the local population there by improving the local economy.

**S/B - PM**

The Prime Minister flagged off five new train services, including two Amrit Bharat Express trains, two regular express trains, and one passenger train. He laid the foundation stone for Bharat Petroleum Corporation Limited's City Gas Distribution Network in The Nilgiris and Erode districts at an estimated investment of over 3,680 crore rupees. Mr Modi also dedicated the Indian Oil Corporation Lube Blending Plant. Speaking at the programme the Prime Minister said, the government is working day and night for the development of the state.

The piped natural gas connection project in Nilgiris and Erode districts of Tamil Nadu will give an eco friendly positive environment, which will be equal to planting 4 crore trees in 8 years.

**S/B - PM**

Later, addressing a public rally organised by the NDA, the Prime Minister referred to the conflict in West Asia saying that it has affected the whole world's energy supply chain.

**S/B - PM- WEST ASIA**

Earlier in the day, Prime Minister Modi launched multiple development projects worth about 11 thousand crore rupees at Ernakulam in Keralam. He also addressed the Golden Jubilee celebration of Akhila Kerala Dheevara Sabha in Kochi this morning. Speaking on the occasion, Mr Modi reaffirmed the NDA government's commitment to boost welfare of the fishermen community in the country. He also attended an NDA meet titled 'Vikasit Keralam with Modi' at Kochi. Speaking on the occasion, Mr Modi said, the present global energy crisis has once again proved the importance of becoming Atmanirbhar. He said, to reduce dependence on other countries in the energy sector, the government has taken many steps in recent years.

**<><><>**

**JEETENDRA:MS NP-I 11.03.2026**

**WOMEN- PANCHAYATI RAJ**

Minister for Panchayati Raj Rajiv Ranjan Singh has said that the Sashakt Panchayat-Netri Abhiyan reflects the nation’s resolve to place women at the helm of grassroots democracy. Addressing the National Conference of Women Elected Representatives of Panchayats in New Delhi today, Mr Singh said that more than 14 lakh women elected representatives across the country are not just participants but architects of governance. He said around 46 per cent of Panchayat representatives in the country are women, reflecting their growing role in local governance.

During the conference, the Ministry of Panchayati Raj launched the Nirbhay Raho initiative under the Nirbhaya Fund to strengthen women’s safety and empowerment in Panchayats. On the occasion, a compendium of best practices

of Model Women-Friendly Gram Panchayats and a publication titled Championing Change: Stories of Women Leading Grassroots Democracy in India were also released. Outstanding women Panchayat leaders from 24 States and Union Territories were felicitated for their contributions to rural governance.

**<><>ISHANI/ROHAN/2238HRS**

**EVE LS - RESOLUTION - OM BIRLA**

Lok Sabha has resumed discussion on Opposition's resolution seeking the removal of Speaker Om Birla. Participating in the discussion, Ravi Shankar Prasad of BJP said, the opposition has brought this resolution to satisfy the ego of some leaders of opposition parties. He said, leader of the Opposition Rahul Gandhi should be careful about his words, when he speaks abroad. Mr Prasad alleged that Mr Gandhi makes remarks against India's Constitution, Parliament, and the Election Commission. He said, Leader of opposition is part of the House but the conduct of leader of opposition is equally responsible. Mr Prasad said that in the past 72 years, a debate on a no-confidence motion against the Speaker has taken place only twice. He said, the position of the Speaker is a very important one.

**(Byte - Ravi Shankar Prasad)**

Responding to Mr Prasad in the House, Leader of Opposition Rahul Gandhi said that he was stopped from speaking in the House on multiple occasions. He said the House does not belong to one party but to the entire country. K C Venugopal of Congress said, the resolution is related to the fundamental principle of democracy and to protect the parliamentary democracy in the country. He alleged that whenever the opposition member stands to speak, mic is not allowed, as this is the only window to speak something. He said, Parliament is a forum to debate and discuss but the speaker does not give the opportunity to the opposition to raise the matter which is important to the country.

Anand Bhadauria of the Samajwadi Party said that the opposition parties have brought this resolution to protect the dignity of the Chair of the Lok Sabha. He said, the Speaker has given time to opposition members to speak, but at the same time, Mr Birla tried to suppress the voice of Leader of the Opposition in the House.

Anurag Singh Thakur of BJP said that during the discussion, most of the MPs praised Om Birla and acknowledged that he had given them the opportunity to

speak. He said that leaders of opposition parties, especially the Congress, behaved improperly with the Speaker when they went to his office. Mr Thakur however, said that the Speaker did not take any action about their behaviour. Mr. Thakur said that during the discussion in the Lok Sabha, the Leader of Opposition Rahul Gandhi violated the rules. He alleged that Mr. Gandhi considers himself above the rules and the law. He added that the House functions on the established norms. Mr Thakur said, this resolution is not against the speaker but this is against the discipline, procedure and equality.

Congress MP Dr Mohammad Jawed had moved the resolution yesterday. He has alleged that Speaker Om Birla disallowed the Leader of the Opposition in the Lok Sabha Rahul Gandhi, and other opposition leaders from putting forth their views in the House and made unwarranted allegations against women MPs of the Opposition. Mr Jawed also alleged that Mr Birla failed to maintain the impartiality needed to command the confidence of all sections of the House.

**<><>DIPENDRA/ANUPAM/SANJEEV/1505**

**GAURAV:: HC EP-I 11.03.2026**

**VAISHNAW - PM TRAINS TN**

Prime Minister Narendra Modi today flagged off five new train services for Tamil Nadu. They include two Amrit Bharat Express, two Express trains and one Passenger train service. In a social media post, Union Minister for Railways Ashwini Vaishnaw said that these train services will strengthen connectivity, tourism, local economy and opportunities for youth. These trains are Nagercoil-Charlapalli Amrit Bharat Express, Podanur-Dhanbad Amrit Bharat Express , Rameswaram-Mangaluru Express, Tirunelveli-Mangaluru Express and Mayiladuthurai-Thiruvarur- Karaikkudi passenger train.

**<><>ANAND KUMAR, MAIL, 2101 HRS**

**JEETENDRA:MS NP-I 11.03.2026**

**PM- KISAN**

Prime Minister Narendra Modi will release the 22nd installment of the Pradhan Mantri Kisan Samman Nidhi (PM-KISAN) scheme from Guwahati in Assam, on 13 of this month. The Ministry of Agriculture and Farmers Welfare highlighted that under this installment, an amount of more than 18 thousand 640

crore rupees will be transferred directly into the bank accounts of more than 9 crore 32 lakh farmer families across the country through Direct Benefit Transfer (DBT).

Sharing this information today through a social media post, Minister for Agriculture and Farmers Welfare Shivraj Singh Chouhan said that with the release of the 22nd instalment, the total amount transferred under the scheme will cross over 4 lakh 27 thousand crore rupees. He said the scheme reflects the Centre's commitment to farmers under the leadership of Prime Minister Narendra Modi.

Mr Chouhan said that under the scheme, eligible farmer families receive financial assistance of six thousand rupees annually in three equal installments. He added that in the 22nd instalment alone, more than 2.15 crore women farmers will receive financial support.

The Minister said the scheme has strengthened the rural economy and reduced farmers' dependence on debt. He added that facilities like the Know Your Status module, face authentication-based e-KYC mobile app and the AI chatbot Kisan-eMitra are helping farmers access services easily.

**<><>ROHAN/ISHANI/AMAN/2215HRS**

**SUDHIR MP-II 12.03.2026**

**FIH HOCKEY**

In the FIH Hockey Women's World Cup Qualifiers 2026, the Indian team secured a dominant 4-1 victory against Wales in a Pool B clash in Hyderabad last evening. Navneet Kaur led the attack with three goals while Sakshi Rana scored one goal. With this victory, India had secured a Semi-Final berth ahead of the fixture. India will now take on Italy tomorrow in the Semi-Final.

**BIMAL/CB/ NET/ 0606 HRS**

**SUDHIR MP-I 12.03.2026**

**BPCL- LPG SUPPLY**

Bharat Petroleum Corporation Limited (BPCL) has assured citizens that the government is making all possible efforts to ensure the smooth and free passage of LPG imports. In a social media post, BPCL said that due to the current geopolitical situation and blockade affecting LPG imports, available supplies are

being carefully rationed to ensure wider distribution. It noted that domestic households have been given the highest priority in the allocation of LPG cylinders. BPCL further said that other requests for LPG supply are currently being reviewed by a joint committee comprising Executive Directors from Bharat Petroleum Corporation Limited, Indian Oil Corporation and Hindustan Petroleum Corporation Limited.

**SHIVANG/VISHNU/0514 HRS**

**GAURAV EP-I 11.03.2026**

**EVE IMD- WEATHER**

The India Meteorological Department (IMD) has issued an orange alert for severe heat wave conditions over Gujarat tomorrow. Similar conditions are expected to prevail over Coastal Karnataka, Kerala and Mahe for the next two days. IMD has predicted thunderstorms accompanied with lightning and gusty winds over Jammu and Kashmir, Ladakh, Jharkhand, Odisha, Uttarakhand and the North East region for tomorrow. The weather agency also said that the similar conditions are likely to prevail over Himachal Pradesh, Sub Himalayan West Bengal and Sikkim tomorrow.

**<><>SUPARNA/ISHANI/2014 HRS**